
**పెద్ద కథ**




సుందరిని రుక్మిణి లాగానా, రాజాలని కోరుకున్నా, వస్తుందని మాత్రం ఊహించలేదు నేను!

హటాత్తుగా చేతి సంచితో సహా గుమ్మంలో ప్రత్యక్షమైన సుందరిని చూస్తే నోట మాట రాలేదు నాకు.

"ఏమిటి ... అలా నోరు తెరిచేశావ్?" నవ్వుతూ చేయిపట్టుకుంది సుందరి...

"అబ్బే ... నువ్వు మా సుందరివేనా?... అని!" నవ్వుతూ భుజం మీద ప్రేమగా తట్టి లోపలికి తీసికెళ్ళాను.

సుందరి మీద ప్రేమ నాకు ఈనాటిది కాదు, మా పెళ్ళినాటికి ఆమెకు సుమారు పదేళ్ళుంటాయేమో—పచ్చగా పుత్తడి బొమ్మలాగా మెరిసిపోతూ, కళ్ళను అవసరం లేకపోయినా మిలమిలలాడిస్తూ, పట్టు లంగాలో బుట్టబొమ్మలా ఉండి పందిళ్ళ కోసం పాతిన స్తంభాల్తో తోటి పిల్లల్తో స్తంభాలాట ఆడుతోంది సుందరి నేను చూసిన మొదటిసారి...

ఏమీ తోచక, అందరూ పనిలో కొట్టుమిట్టాడిపోతుంటే, పని లేక తలంటుపోసుకున్న జుట్టును వేళ్ళతో చిక్కుతీసుకుంటూ కిటికీలోంచి చూస్తూ నిలబడ్డాను నేను.

ఆడుతున్న పిల్లలు ఒక్కసారి ఆగిపోయి నావంకచూసి గుసగుసలాడటం మొదలెట్టారు. మాటలు అర్థం కాకపోయినా బుగ్గన చుక్క నుదుటన కుంకుమతో పొడుగ్గా తీర్చిన బొట్టునూ చూసి నన్ను పెళ్ళికూతురిగా గుర్తించి నా గురించే మాట్లాడుకుంటున్నారని అర్థం అయి, నవ్వుతూ చేయి ఊపాను.

అంతవరకూ చూస్తున్న వారంతా కాస్త వెనకనున్న వారిని "నువ్వు నడంటే...నీవే నడు..." అంటూ నెట్టుకోవడం మొదలుపెట్టారు. అందరికీ రావాలనే ఆరాటం... రావడానికి కొత్త...బెంకు!

ఎవరు ముందు దారి కాసారో తెలీదు కానీ అందరూ వచ్చేరు. పిలవడమైతే పిలిచానే కానీ ఏమని పలకరించాలో తెలియదు.

తడుముకుంటూనా ఏదో మాట్లాడ్దామను కుంటూండగానే "పెళ్ళికొడుకు మా మాకు అన్నయ్యండీ" అంది సుందరి గర్వంగా ముఖం పెట్టి "నాకు బాబాయ్" "నాకు బావ" అంటూ వరసగా పేర్లను చెప్పేసినట్టు గడగడా చెప్పేసారు అందరూ—ఈ లోగా సరిగా మాటలురాని మరో పాప "నాకు...మా మామయ్య...మా మ య్య...మరి...నీ కే మ వు తాడు...?" అంది. అవును...ఏమవుతాడు...? చుట్టుప్రక్కల పనిపాటలు చేసుకుంటున్న బంధువులందరూ ఫక్కుమన్నారు" దానికీ మొగుడవుతాడు!" నవ్వుతూ ఎవరో అన్నారు. అలాంటి మాట వినడం మొదటిసారి కాబట్టి సిగ్గుతో పక్కగదిలోకి వెళ్ళిపోయాము.

ఈ చిన్న సంఘటనతో సుందరి నాకు గుర్తుండి పోయిందని నేను అనుకోను. సుందరిని చూసిన క్షణంలోనే ఆమె రూపులో, మాటలో, చూపులో ఏదో ప్రత్యేకత కన్పించింది నాకు. అది అందరికీ అన్పిస్తుందో లేదో నాకు తెలియదు.

ఆ ప్రత్యేకత ఆమె జీవితంలో కూడా ప్రతిబింబిస్తుందని నేను కలలో కూడా ఊహించలేదు.

మా పెళ్ళి అయిన ఏడాది తిరుగుతుండగా మా పెద్దపాప పుట్టినప్పుడు...పురిటి రోజుల్లో సుందరి పెళ్ళి అయింది. పెళ్ళికి మా వారు వెళ్ళి వచ్చారు. "ఏమిటో...బొమ్మల పెళ్ళి మాదిరి ఉంది. ఇద్దరూ చిన్నపిల్లలే...అరె

రాత్రి పెళ్ళి...ఒకటే నిద్ర...అయినా మా పెదనాన్నకు మరీ జ్ఞానం లేకుండా ఇంతలేసి పిల్లలకి పెళ్ళిళ్ళేమిటి ?" పురిటి గది గుమ్మం దగ్గర నిలబడి పెళ్ళి విశేషాలు చెప్పారు.

"అదేమిటండీబొత్తిగా పదకొండేళ్ళయినా పూర్తి కాలేదు. ఆ పిల్లాడికి ఎక్కువేళ్ళ లేవు — ఏం ముంగాలొచ్చేసిందని ... పోనీ పై సంబంధమా అంటే అదీకాదు...పాతికేళ్ళు వచ్చి పెళ్ళి కాకపోతే ఆశ్చర్యపడడం లేదు ఈ రోజుల్లో...పదేళ్ల పి...ల్లకి!!"

బహుశ ఆ మాట నా నోట్లోంచి అప్పటికి పదిసార్లు వచ్చి ఉంటుంది. ఎవరికి ఇష్టమున్నా లేకపోయినా పెళ్ళి జరిగి పోయింది...ఇంక మనం కోరవలసింది వాళ్ళ సుఖ సంతోషాలే అని మనసును ఎలాగో దిటవు చేసుకున్నాను.

సుందరి మొగుడు స్కూల్లో చదువు తున్నాడని...సుందరిని చదువు మాన్పిం చేసారు. "స్కూలు చదువు అవగానే పిల్లని తీసికెళ్తాం...మాకేం లేదా...పోదా... వ్యవసాయం చేసుకుంటూ ఈ కరణీకం చేస్తూ... ఉన్నచోటే కడుపులో చల్ల కదలకుండా ఉంటాడు ..." అందట పెళ్ళికొడుకు నాయనమ్మ. 'ఏ క్షణాన్నో రాలిపోతాను ... నా కళ్ళతో ఒక్కగానొక్క మనవడి పెళ్ళి చూసి మరీ పోతాను' అంటూ బలవంతంగా పెళ్ళి చేయించి పెళ్ళి కాగానే అమాంగల్య మహిమ ఆవిడలో పనిచేసినట్లు చావక ఇరవై ఏళ్ళ మా కంటె వయస్సును తగ్గించుకుని సుందరి కూతురు పెళ్ళిదాకా వుంటాననట్లు తయా రయిన ఆవిడను చూస్తే నాకు తగని చిరాకు. ఇలాంటి ముసలమ్మల మూలంగా సుందరి లాంటి మొగ్గలెన్నో మొదట్లోనే రాలిపోతు న్నాయి.

ఆవిడతో సుందరి పెళ్ళి అయిన కొత్తలో ఎప్పుడైనా ముఖప్రీతికోసం రెండు మాట లాడినా తర్వాత ... సుందరి రాత తారుమార య్యాక ... ఆమె ముఖంచూస్తే పంచ మహా పాతకాలు సోకుతాయన్నట్లు వుండేదినాకు. 'ఇప్పుడు చల్లారిందా ఏ కోసం ?' పీడ పోయినా ఎవరూ బాధపడరు. నీ కోరిక తీర లేదని ... సుందరి ఆశలన్నీ నాశనంచేసేసి ముందున్న నవ్వుని బతుకులో చిచ్చుపెట్టి నీవు తృప్తిగావున్నావా? " ఎవరో ... మన సులో కసిదీరా తిట్టుకునేదాన్ని — " దాని ఖర్మ అలావుంటే ... ఎవరుమాత్రం ఏం చేయగలరు ?" అనేవారు మా వారు. నాకు మాత్రం ఆ ఖర్మ సిద్ధాంతాన్ని చూసినా, దానిని నమ్ముకుని కాళ్ళు జాపుకుని కూర్చునే వాళ్ళనా మంటకి కారం రాసుకున్నట్లు వుంటుంది.

కాపరానికి వెళ్ళకుండానే ఆ అవసరం తీరిపోయిన సుందరి పుట్టింట్లోనే తలమాసి తెల్లచీరలో వుండిపోయింది. చీరలు కట్టా లన్నసంబరం ఇలా తీర్తుందనుకోలేదు ! అంటూ వుంటుంది అప్పుడప్పుడు. పెళ్ళి కానంతసేపూ "అయ్యో ... పలుగురూ ఏమనుకుంటారో..." అనే చింత, పెళ్ళి అయి మొగుడుపోయి పుట్టింటిలో వుంటే నిశ్చింత !

పన్నెండేళ్ళ సుందరి నాలుగేళ్ళు తిరిగే సరికి పదహారేళ్ళదయింది. మూడో నాడితో సంతానాప్పరికట్టాలన్పించి అమ్మకు ఉత్తరం రాస్తే తను 'అనారోగ్యంగా ఉన్నానం'టూ 'రాలేను... నువ్వేరా' అంటూ రాసిందామె. "మా వారు మీ పల్లెటూళ్ళో...ఛవ్... పిల్లేదు... అయినా ఎలా కుదురుతుంది?" అంటూ గొడవచేస్తే, మా అత్తగారు లేని మూలంగా వరసయిన పెద్దత్తగారికి పిలు వెంబడి రమ్మని... పిలువనాకపోతే కనీసం సుందరినైనా పంపమనీ ఉత్తరం రాసారీయన.

ఉత్తరం అందిన నారానికి చిన్న ట్రంకు పెట్టెతో సుందరిని తీసుకొచ్చి వదలి వెళ్ళా డామె తండ్రి.



"ఏంట్రటా బటికి రావడంలేదు ??"
"మొన్న మాయింట్లో దొంగలు పడ్డారా నా పలకా పుస్తకాలుకూడా పట్టుకెళ్లారు!"

"వచ్చి నాలుగు నెలలయింది... వెళ్ళి పోతాను..."అంటూసుందరిఎంతగొడవచేసినా నేను ససేమిరా ఒప్పుకోలేదు. అదిలోనే బుగ్గి పాలయిన ఆమెను చూస్తే నా స్వంత చెల్లెలిని చూస్తే కలిగే ఆప్యాయతా, ఆమెభవిష్యత్తు తల్చుకుంటే ఆమెకు తెలియని దిగులుకల్గేవి. అందుకే "సుందరీ...చదువుకో కూడదూ?" అని అడిగాను.

'ఎక్కడ ?' నవ్వుతూ అడిగింది. వేరే ఎక్కడో ఎందుకూ ఇక్కడే... మా దగ్గరే! అన్నాను.

"ఇప్పుడా...?" చిన్నతనంలోనే పెద్ద... ఆరిందా లాగా నవ్వింది.

"ఇప్పుడా అంటే...నీకేం వయసు మించి పోయిందని...? రోజూ చూడటంలేదూ పాతికేళ్ళ వాళ్ళు కూడా పుస్తకాలు పట్టుకుని వెళ్తున్నారు ?"

"వాళ్ళకు ఉండకపోవచ్చు కానీ...నాకు సిగ్గు !"

"పో నీ లే...పుస్తకాలతో వీధిన వెళ్ళక్కర్లేదు. ఇంట్లో నేను చెప్తాను... మెట్రిక్కు కట్టు ..."

"ఏమిటో ... చదివి నేనేం చెయ్యాల్లే వదినా..."

"ఏదో చేయడానికేనా చదువు ... ? విజ్ఞానం కోసం చదువు – చదివితేనైనా నీకు లోకంపోకడ తెలుస్తుందేమో"

"లోకంపోకడ అకళింపు చేసుకోడానికి నేనేం మీలా పట్నాల్లో వుండాలా ... ఊళ్ల వెంట తిరగాలా...ఆ పల్లెటూళ్లో నా తెలివి చాల్లే !"

నిరుత్సాహంగా, మాటకు పదిసార్లు నిట్టూరుస్తున్నట్లు భారంగా, నిర్లక్ష్యంగా మాట్లాడే ఆమెకు ఎలా నచ్చజెప్పాలో తెలియ లేదు.

" ఊరెళ్ళాక ఏంచేస్తావ్ ? " ... వార పత్రికలో బొమ్మలు చూస్తున్న సుందరిని అడిగాను.

"ఏమిచెయ్యను ... ఇన్నాళ్ళు ఏంచేసానో అదే! "

"అంటే...నాకు తెలియడంలేదు!"

"భోజనం...నిద్రా..." చిన్నగా నవ్వింది

"అలా ఎన్నాళ్ళు...?"

"బతికినన్నాళ్ళు..."

"ఎవరు పెడ్తారు?"

"ఎవరు పెడ్తే వాళ్ళే ." !

సుందరి నిర్లక్ష్య వైఖరి నాకు తెలియకుండానే కోపాన్ని తెప్పిస్తోంది. నా మాటలను అతితేలిగ్గా అనలవి సమస్యలే కావన్నట్లు ఉందామె ధోరణి.

## స్వయంకృతం

"అంటే...అడుక్కుంటావా?" అనుకోకుండానే చాలా కఠినంగా అడిగేసాను.

"నా రాతలో అది ఉంటే నేను తప్పించుకోవాలంటే మాత్రం తప్పుతుందా?" గొంతులో ఏదో అడ్డు పడినట్లు మాట్లాడి లేచి వెళ్ళిపోయిందామె.

"ఏమీ అనుకోకమ్మా ... ఏదో బాధలో అలా అనేసానే కానీ ... మేంఅంతా ఉండగా నీకు ఆ ఖర్మేం పట్టింది...?" వక్కగదిలో కళ్ళనీళ్ళు తుడుచుకుంటున్న ఆమెను సమీపించి నా వైపుకు తిప్పుకున్నాను.

"వదినా..." అంత కష్టమూ ఒక్కసారి ముంచుకు వచ్చినట్లు బావురుమందామె.

మనసులో ఎన్నో బాధలూ భావాలు మెరి తిరుగుతున్నా మాట్లాడలేని పరిస్థితి అది.

వరుసగా ఒక నెల రోజులు పగలూ రాత్రీ చెవిలో ఇల్లు కట్టుకుని పోరగా మా బలవం తంమీద తప్పనిసరిగా"సరే...చదువుతాను..." అంటూ వొప్పకుంది "కానీ...నాన్న ఏమంటారో..." జంకింది. "మరేం ఫర్వాలేదు... మీఅన్నయ్య నీతో వచ్చి ఆయనకు నచ్చచెప్తారు"అని రెండో రోజునే వారిద్దరిని బయల్దేరదీసాను. "అమ్మయినా వినుక్కుంటుందే కానీ... నువ్వు...దేవతవి వదినా..." వెళ్ళలేక వెళ్ళలేక బలవంతంగా ఎవరో లాగుకెళ్తున్నట్లు వెళ్ళిపోయింది సుందరి. ఆమె వెళ్ళిపోయిందన్న బాధ నాలో కలిగినా తిరిగి పరిస్థితులు అనుకూలిస్తే నెల తిరగకుండా వచ్చేస్తుందన్న ధైర్యం సంతోషాన్ని కల్గించింది.

"ఎప్పుడూ ఇక్కడే ఉంటే నలుగురూ ఆక్షేపిస్తారుట...నెలకోసారి పంపిస్తానన్నాడు..."అంటూ చెప్పారాయన రాగానే.

"అదేమిటండీ...?"

"ఆ మాత్రం వొప్పించేసరికి ఎంతప్రాణం వినుగొచ్చిందో నీకేం తెల్సు...?" విసుక్కున్నారాయన — సాధారణంగా కోపగించుకోని మనిషి...కోపగించుకున్నారంటే...చాలాగొడవే జరిగి ఉంటుందని గ్రహించాను నేను. కానీ ఆ విషయాలేవీ ఎవరినీ అడగడం ఇష్టంలేక తర్వాత సుందరి ఎన్నిసార్లు వచ్చినా వివరాలు అడగలేదు.

నాలుగో క్లాసులో ఆగిన చదువును మెట్రిక్ దాకా సాగదీయాలంటే కనీసం మూడేళ్ల కుస్తీ.

చెప్పినది వెంటనే గ్రహించేసేది సుందరి. మూడ్ బాగావున్నప్పుడు పాఠం పూర్తి


దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



ఎరిసీజము (బుడ్డ) లకు, అప్పటి నరము బలహీనతచే అంగము చిన్నదై అవసర కాలములో అసంతృప్తి. ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. స్వయంగా సంప్రదించండి. శ్రీ బాలాజీ వైద్యశాల, డా: దేవర, టి. బి. రోడ్, ఫోన్: 551, తెనాలి. బ్రాంచి: 9.డి, శివాజిస్ట్రీట్, మద్రాసు. 17.

ఆటో మొబైల్ ఇంజినీరింగ్

ప్రపంచ ప్రఖ్యాతిచెందిన A.M.I.M.I. (లండన్) డిగ్రీ పొందండి. నాన్‌మెట్రిక్స్ కూడ అర్హులే. కోర్సుకాలపరిమితి:1½సం.లు.


చేరండి:

H·I·E·T· COLLEGE

స్థాపితం : 1964 — ఫోన్ : 62820

పి & టి. కాలనీ, గోల్కొండ క్రాస్‌రోడ్స్, ముషీరాబాద్, హైదరాబాద్-500048.

1973లో ఈ కళాశాల అత్యుత్తమైన ఫలితములు సాధించింది.







శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు

అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీ

శాలోఫెన్ తలనొప్పి, ఫ్లూ, పంటినొప్పి, ఒళ్లు నొప్పులకు అతి నిశ్చయంగా, శీఘ్రంగా ఉపశమనం కలిగిస్తుంది. ఇది నిరపాయకరమైనది. శాలోఫెన్ డాక్టర్లు సిఫారసుచేసే పటుత్వైన ప్రక్రియ కలిగియుంది.

FDS/AS/1928 TER

కాకుండానే నాకే బోధపరిచేలాగా కన్పించేది. ఒక్కొక్కప్పుడు ... ఒక స్పెల్లింగ్ చెప్తే అది మళ్లీ నెలలో తిరిగివచ్చినా వచ్చేదికాదు ... తెలివితేటలున్నా పరిస్థితులు ఆమెపై ప్రభావాన్ని చూపుతున్నాయని గ్రహించేము మేము.

''అబ్బ ... ఇక్కడ మనసింత హాయిగా ఉంటుందా అక్కడో నరకం వదినా ...''

సుందరికి పురాణాలన్నా, పెద్ద కబుర్లన్నా చాలా విసుగు. ''పురాణ కాలక్షేపాన్కి రావే ...''అనేనాయనమ్మన్నా,తన వయసును నాల్గురెట్లు పెంచేసి తమలో కలుపుకోజూసే పూర్వసువాసినిలన్నా అసహ్యం ఆమెకు. ఇటు కన్నెపిల్లల్తో తిరగలేక, అటువారితో కలవలేక, అందరూ తనను చూసే జాలి చూపులు భరించలేకా ... నరకంలో ఉన్నట్లు బాధపడ్తోందని తెల్సినా ''నలుగురూ ఏమనుకుంటారో!'' అని అన్నింటికీ అనుమానపడే మా పెద్ద మామగారి పోరు పడలేక అయిష్టంగానైనా సుందరిని నెలకోసారి వాళ్ల ఊరు పంపేవాళ్లం.

సుందరి చదువు మొదలుపెట్టి సుమారు ఒక ఏడాది కావస్తోంది

ఎప్పటిలాగే ఆమె వస్తానన్న రోజుకు వస్తుందని ఎదురుచూస్తూ భోజనం చేయకుండా కూర్చొన్నాను. రెండ్రోజులు గడిచినా ఆమె రాలేదు. కారణం తెలియ్యలేదు. ఎవరికైనా అనారోగ్యం చేసి ఉంటుందేమోనని మనసు సముదాయించుకోజూసిన రోజున సుందరి దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది.

''నేను చదువుకుంటున్నానని తెల్సి, మా అత్తవారు కోపగించుకున్నారు...మొన్న వాళ్ళ తరపు మనిషెవరో వచ్చి అలా చదివించడం తమకు ఇష్టం లేదనీ, అది ఇప్పటివరకూ కనీవినీ ఎరుగని పని అనీ చదువు ప్రారంభించే ముందే తమ అంగీకారం తీసుకోలేదెందుకని నాన్నగార్ని అడిగారు. నాన్నగారి సంగతి నీకు తెల్సుగా ... నిన్నూ అన్నయ్యనూ నాలుగు తిట్టుకుని నన్ను పంపనన్నారు.

నువ్వు నమ్మినా నమ్మకపోయినా మన చేతుల్లో ఏమీ లేదు వదినా ... మన బ్రతుకును దేముడు ఏనాడో నిర్ణయిస్తాడు. ఆ ప్రకారం మనం నడవాలే కానీ...ఎదురు తిరిగి రాసిన రాతను చెరుపుకోగలమనుకోడం తెలివితక్కువ!''

నాకంటే పదేళ్లు చిన్నది పండుముసలిలాగా రాసింది. ఉత్తరం చూపించి, 'మీరు వెళ్ళిరండి'అని ఎంత బతిమాలినా వెళ్ళనని మొండికేసారాయన. 'నేను వెళ్తానంటే' వద్దన్నారు. ఏం చేయాలో తెలియక అయోమయంలోపడి ఉండిపోయాను నేను. 'చదువు మానేస్తున్న బాధకన్నా, తరుచూ మీయింటికి రాలేనన్న బాధ ఎక్కువగా ఉంది' అని రాసింది సుందరి చివరన.

నాల్గురోజులదాకా జోరీగల్లా తిరిగిన సమస్యలు మెల్లగా చప్పబడి క్రమంగా అలవాటైపోయాయి.

''అంటూ, ఆచారం తెలియని ఇళ్ళకు తరచూ పంపడంవల్ల ఇలా తయారయ్యావు''

''అందరి ఆడపిల్లల్లాంటి దాని వను కుంటున్నావా? ఇలాంటి మాటలు తరచూ విన్పిస్తాయని తెల్సినా ఏమీ చేయలేక, సుందరి మీది ఆసక్తిని తగ్గించుకోవాలని బలవంతంగా ప్రయత్నిస్తున్న రోజుల్లో ... చక్రపాణి పెళ్ళి జరిగింది.

చక్రపాణి మావారికి చిన్నప్పట్నుంచీ క్లాసుమేట్. ఎం. ఎస్సీ అయ్యాక దార్లు చీలిపోయినా అనుకోకుండా తిరిగి అవి పదేళ్ళ తర్వాత కల్సుకున్నాయి. మావూరు ట్రాన్స్ఫరయి వచ్చిన కొద్ది రోజులకే ఎంతో దగ్గరయిపోయాడతను. ముప్పై ఏళ్ళు దాటుతున్నా పెళ్ళి చేసుకోక, హోటల్ తిండి బావుండదంటూ తరచూ మా యింటిమీదకు దండెత్తేవాడు. ఎంతో చనువుగా, ఏమీ దాపరికం లేనట్లుండే అతను అసలు విషయాన్ని కొసదాకా దాచి 'ఎల్లుండి నా మేరేజ్' అని సడన్‌గా పిలిచాడొకరోజు. అతను చెప్పగా తెల్సిన వివరాలు — ఆ అమ్మాయి విజయవాడలో కల్సిందనీ, టీచర్‌గా వర్క్ చేస్తోందనీ పెళ్ళి అయిన ఆరునెలల్లో సడన్‌గా భర్త ఏక్సిడెంట్‌లో పోయాడనీ చెప్పి, 'నా కోసం అతను తప్పుకుని ఉంటాడు' అన్నాడు జోకింగ్‌గా!

తెలియని జలదరింపు కల్గింది నాకు. సుమారు ఆరు నెలలు భర్తతో కాపరంచేసిన ఆమెను ఇంత మనస్ఫూర్తిగా వివాహమాడుతున్నాడు చక్రపాణి అది ధైర్యమే! ఆ మాటే పరోక్షంగా అన్నాను.

''నేను ఏదో సాంఘిక సంస్కర్తగా బహుమతులు పొందడానికి చేసుకోవడంలేదు. నాకు నచ్చింది. చేసుకుంటున్నాను. మొగవాడు రెండోపెళ్ళి చేసుకోగా తప్పులేనిది...ఆడదానికేనా ... అందునా నిండుగా ఏడాదయినా కాపరం చేయని ఆవిడను జీవితమంతా అతని మరణానికి ఫలితాన్ని అనుభవించమనడంలో న్యాయం ఉందా?''

ఘాటుగా, చాలా సీరియస్‌గా చాలాసేపు లెక్చరిచ్చాడు చక్రపాణి. ''అయ్యో...సుందరి చదువుకుంటూ ఉండి ఉంటే వీరిద్దరి మధ్యా సయోధ్య ఏర్పడేదేమో!'' అన్పించి లోలోపల బాధపడ్డాను.


''అయినా ... చదువుకున్న ... మీరిలా అడుగుతారని అనుకోలేదండీ!'' అంటూ ఆశ్చర్యపోయాడతను.

నాకూ చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎందుకంటే-సుందరిని చదివించాలి ... ఆమెకు ఒక ఉపాధి కల్గించాలని ఆరాటపడ్డానే కానీ ఆమె రాత ఇంకో మార్గంలో తిప్పాలని అనుకోలేదు. పెళ్లి ... మొగుడు ... సంసారం ... సుందరి విషయంలో ఇవి తట్టనేలేదు. ఇన్నాళ్లూ ... నేను అనుకున్నంతగా నా మనసూ పెరగలేదన్పించింది ...

కానీ...సుందరిని ఏపాటు చేసుకుంటాడాయన?

(ఇంకావుంది)






(గత సంచిక తరువాయి)

ఎవరైనా సుందరిని పెళ్ళాడిందికి అంగీకరించినా...సుందరి ఏమంటుందో? ఆమెను బలవంతంగా ఒప్పించినా...ఆమె తల్లిదండ్రులు ఒప్పుకోవాలి కదా? ఇలాంటి సమస్యలు చక్రపాణికిలేవా? ఉన్నా అతడు...లక్ష్యపెట్టడు...భయపడ్తేనే మరింత భయం. కప్పుకుంటేనే చలి పెరుగుతుంది...నిజమే ఎవరినో తగిన వ్యక్తిని చూసి ఒప్పించి, సుందరికి బలవంతంగానైనా ముడివెయ్యాలి. పెళ్ళంటూ జరిగాక ఎవరెన్ని అన్నా సుందరి సుఖంగానే ఉంటుంది.

అప్పట్నుంచి సుందరిమీది దృష్టి... సుందరికి కాబోయే భర్త మీదకు మళ్లింది.

డబ్బు బాగా ఉండాలని కాదు...పెద్ద చదువు అవసరంలేదు రూపంతో పనిలేదు—అన్నింటినీ మించిన మనసు కావాలి. ఈనాడు జాలితో చేసుకుని—రేపు 'నిన్ను ఉద్ధరించాను' అంటూ నరకం సృష్టించే వ్యక్తికన్నా ఇప్పటి నరకమే నయం!

నాకు స్వంత అన్నదమ్ములు లేరు. లేని వాళ్ళ గురించి బాధ పడటంకన్నా ఉన్న వాళ్ళల్లో ప్రయోజకు లెవరు? అని ఆలోచిస్తే నయమన్పించింది. మా వార్ని అడిగితే ఎవరైనా చేసుకుంటే అంతకంటే మంచి మరొకటి లేదు. కానీ...మన వాళ్ళల్లో...అంత సంస్కారవంతు లెవరు? అంటూ పెదవి విరిచేసారు—మనవాళ్ళే కావాలా?అని అడిగాను.

పూర్వపు సమస్యల లాగా ఇది కాలం అడుగున కూరుకుపోలేదు...ఎక్కడికి వెళ్లినా ఎవరితో మాట్లాడినా ఈ కోణం నుండే నా ఆలోచనలు సాగేవి. ఒకళ్ళిద్దరు ద్వితీయ కళత్రాన్కి సిద్ధంగా ఉన్నవారైనా...చక్కని కన్యలను కోరుకున్నారే కానీ...బాల వింతతువు వాసన పడనివారే—ఇలా ఆలోచనా తరంగాల్లో కొట్టుకుంటున్న రోజుల్లో...హఠాత్తుగా దిగాడు మా వాసు. ఎక్కడో విదేశాల్లో పెద్ద హోదాలో పాతుకుపోయిన వాడు...వచ్చి... ఒక్కసారిగా "అక్కా!" అంటూ గుమ్మంలో నిలబడ్తాడని కల్లోకూడా ఊహించలేదు నేను.

"రెండు నెలలే శలవు. అందర్నీ చూసి పోదామని వచ్చాను. అమ్మా నాన్నా నెక్స్టు ఇయర్ వస్తారు ఇండియాకు" నాలుగేళ్ళ కబుర్లూ రెండ్రోజుల్లో చెప్పడాన్కి ఒట్టు పెట్టుకున్నట్లు గడగడా చెప్పేస్తున్నాడు.

"నువ్వు వస్తున్నట్టు కనీసం ఉత్తరమైనా లేదు. పోనీ కెనడానుండి అక్కర్లేదు. ఇండియా కొచ్చాకైనా రాయలేకపోయావా?" వాడి ప్రక్కన కూర్చొంటూ అడిగాను.

"ఉత్తరం అందలేదూ...? పదిరోజులైందే ... సర్లే...నేవెళ్ళిపోయాక వస్తుంది కానీ ... ఏమిటి సంగతులు ?" బూట్లు విప్పుకుని స్లిప్పర్లు వేసుకుంటున్న వాడి పాదాలవంక చూసాను. తెల్లగా...నున్నితంగా అతి శుభ్రంగా మెరుస్తూ ఉన్నాయి. మట్టిలో కాలుపెట్టని మహారాజు! పాదాల నుండి నాదృష్టి ముఖంవైపు మళ్లింది. అదేమీ పట్టించుకోనట్లు టవల్, సోప్ తీసుకుంటున్నాడు తన సామానులోంచి ... ఇతడు ... ఇంత అందగాడు—హోదాకు హోదా ఉన్నవాడు ...సుందరిని వివాహం చేసుకుంటాడా ?

"ఏమిటి ... నేంలేచినా నువ్వులేవవా?" లోపలికి నడిచాడు.

రెండోరోజు రాత్రి పిల్లలు నిద్రలు పోయాక ముగ్గురం పేక కలిపాం.

"ఆఁ ... ఏమిటోయ్ ... అక్కడెవరైనా పిల్లని చూసుకున్నావా...?" ఈయన హాస్యం చేసారు.

కబుర్లు మెల్లిగా పెళ్లివైపు మళ్లాయి. నేను వాడి సమాధానం కోసం పేకముక్క వెయ్యడం మానేసి చూస్తూ ఉండిపోయాను.

"నువ్వేమిటి ... అలా బిగపట్టేసుక్కూర్చొన్నావ్...కార్డు వెయ్యి" నన్ను తట్టి లేపారు.

"ఏం బావగారూ... మీ దృష్టిలో ఎవరైనా ఉన్నారేమిటి చెప్పండి...మనలో మన మాట" కన్నుగీటి నవ్వుతూ అడిగాడు వాడు.

"నా దృష్టిలో ఉంటే నీ కెందుకిస్తాను—నే కట్టేసుకుంటా గానీ!"

ఇద్దరి సంభాషణా వింటూ కూర్చున్నాను మౌనంగా.

"అలా పనికిరానివంటి బాబూ...ఉంటే చెప్పండి లేవదీసుకు పోతాను..."

చూసావా ... మి తమ్ముడు ఎంత ప్రయోజకుడయ్యేడో ... వ్యవహారం చాలా దూరం వచ్చేసింది'' నాతో అన్నారు.

''పెళ్ళిఅయిన మీకు మళ్ళీ కట్టుకోవాలని ఉంటే ... బ్రహ్మచారిని ... నాకు ఉండ దంటారా ?'' నవ్వాను.

''అయితే...పెళ్ళికాని వాళ్ళందరూ బ్రహ్మ చారులేనన్న మాట !''

ధోరణి మారింది!...''ఆటవెయ్యండి...'' అని ''సరేలే కానీ...సీరియస్‌గా చెప్పు...పెళ్ళి చేసుకోవా ?'' అన్నాను.

''పిల్లను చూపించు !'' ఒక్కొక్క ముక్క ఎత్తుతూ అన్నాడు.

''చూపిస్తే తాళి కట్టేటట్లు మాట్లా డుతున్నావ్‌లే కానీ...పిన్నీ బాబాయ్ ఏమంటు న్నారు నీ పెళ్ళి విషయంలో ?''

''ఏమిటి వాళ్ళనేది ? నేయిష్టపడ్తే చాలంటారు !''

''పోనీ ఒక మాట చెప్పు...దాచకుండా... మనదేశం పిల్లని చేసుకుంటావా... అక్కడే ఎవర్నైనా?''

''అబ్బే... లేదే...ఎప్పటికైనా మనదేశం, మన ప్రాంతాల పిల్లనే చేసుకుంటాను...''

దేశాలు తిరిగి, నాలుగు రకాల మనుష్యు లనూ చూసిన మనిషికి నా మనసులో ఉన్న మాట చెప్పడంలో తప్పులేదనిపించింది.

''అయితే నేను ఎవరినైనా చెప్తే... బల వంతం ఏమీ లేదు...ఆలోచిస్తావా ?''

''ఆహాఁ...''

మూడో నాడు తీరికగా కూర్చొన్నప్పుడు అన్నీ వివరించి చెప్పాను. వెంటనే ఏమీ సమా ధానం చెప్పకుండా ఆలోచిస్తూ కూర్చొండి పోయాడు వాసు.

''బలవంతం ఏమీలేదు—ఆ పిల్లనుచూస్తే నా స్వంత మనిషి అన్పించబట్టి అలా చెప్పానే కానీ...చెప్పాక చేసుకోకపోతే కోపం వస్తుం దనుకోకు !'' అన్నాను.

''అబ్బే... చేసుకోడానికి పెద్ద అభ్యంత రాలేం ఉంటాయికానీ... మరి ఏమీ చదువుకో లేదంటున్నావ్ ?''

పెద్ద బరువు దించినట్లు ఫీలయ్యాను. అతను అనేది ఒక సమస్యకాదు. చదువుకన్నా నల్గురిలో మాట్లాడగలిగే పరిజ్ఞానమే అతనికి ముఖ్యం. ఆ సుందరిలాంటి తెలివైన పిల్లకు అది నల్లేరు మీది బండినడకే ! ఆ విషయమే చెప్పాను.

''అలా అయితే నాకు పెద్ద అభ్యంతరం లేదు కానీ నీవు ఎంత అందగత్తె అని చెప్పినా ...మరి ఒకసారి నేనూ చూడటం న్యాయం కదా... వాళ్ళ ఊరు వెళ్ళి చూసిరానా ?''

''అమ్మో ! నువ్వువెళ్తే... ఆ అమ్మాయి కన్పిస్తుందేమిటి — నేను రప్పిస్తాను ... ఈలోగా నీవు కాసిన్ని ఊళ్ళు తిరిగిరా. పదిహేను రోజులు పడ్తుంది ... '' అంటూ వాసును చాలా సంతోషంగా మిగిలినఊళ్ళకు తరిమేసాను.

అతను వెళ్ళిన మర్నాడే సుందరి పేరున ఒకటీ, పెద్ద అత్తగారి పేరున ఒకటీ నాకు అనారోగ్యంగా ఉంటోందనీ, సుందరిని అన్యథా భావించక పంపితే ఒకనెల అట్టే పెట్టుకుని పంపుతాననీ, స్వంతచెల్లెలు లాంటిదని తోచి ఆ విధంగా రాస్తున్నాననీ, లేని మన్ననా, రాని జబ్బూ కుప్పిస్తూ చదివే వాళ్లకు సీర్సం వచ్చేలాగా ఉత్తరాలు రాసి పోస్ట్ చేసాను.

''నువ్వు చేసే పని ఎన్ని గొడవలను రేపు తుందో ఆలోచించుకు మరీచేయి! '' శ్రీవారు బెదిరించారు. అంతకంటే గట్టిగా అరిచినా వినేపరిస్థితుల్లో లేనని ఆయనకూ తెల్సు !.

''వచ్చినప్పట్నుంచీ చూస్తున్నాను నీవు మా వదినవేకాదు ... ఏమిటో తెగ హడావుడి పడిపోతున్నావ్ పెళ్లివారిలాగా ! '' నవ్వుతూ అంది సుందరి.

'ఒక్క పెళ్లిలోనే నేమిటి హడావుడి ... కుదిరేముందు ఎంతపని ... ? కుదిరేక ఎంతపని ... ? పెళ్లివారమే అనుకో ! ' అన్నాను.

''ఏం మీ చెల్లెలి పెళ్లి కుదిరిందా ? '' అంతకంటే సుందరికి తడ్తుదనుకుంటే నాదే పొరబాటు.

''అబ్బే...'' అనేసి ఊరుకున్నాను.

సుందరి వచ్చి రెండు రోజులు పూర్తయినా అసలు విషయం ఎలా ఎత్తాలో తెలియడం లేదు—

''అనారోగ్యం అని రాసావు...మునపటి కంటే ఆరోగ్యంగా ఉన్నావ్ ?'' హాస్యం చేసింది సుందరి.

''పోనీ ... నిన్ను చూడాలన్పించిందనుకో కూడదూ ?''

''అదే అనుకున్నానులే !''

''సుందరీ మా తమ్ముడొకడు కెనడానుండి వచ్చాడు. మా వాడిని నేను పొగడకూడదు కానీ...చాలా బావుంటాడు, పెద్ద చదువు— పెద్ద ఉద్యోగం...''

''అయితే ఏమిటి...?'' జడ చివర్న తన ఆలోచనలకు వేసినట్లే బిగించి ఊలుముక్క పెట్టేసింది.

''అబ్బే...సంబంధం ఏదయినా ఉంటే చెప్తావని !'' ఇంకేమనాలో తెలియదు. సుందరి ఎదురుగా ఎప్పుడూలేని జంకు. ఎన్నోసార్లు చెప్పాలని ప్రయత్నించినా, చెప్ప లేక, వాసు వచ్చాక పరిస్థితి అదే చక్కబడ గలదని వాయిదా వేసేసాను. మనసులో సుందరి పరిస్థితిని అర్థం చేసుకుని సుఖపడ్తుందా అనే సందేహం...సుఖపడాలని ఆశ !


వస్తానన్న దానికన్నా నాల్గురోజులుముందే వచ్చేసాడు వాసు. ముందు సుందరే గుమ్మం దగ్గర కనబడింది. ఎవరైనా వచ్చినా గబ గబా లోపలికి పరుగెడ్తున్నట్లు లోపలికి వచ్చేసి, ''ఎవరో వచ్చారు !'' అంటుందే కానీ ఎవరో...ఎందుకో—ఇవేమీ అడగదు.

అదేవిధంగా వాసును చూసి ''వదినా... ఎవరో వచ్చారు !'' అంది. చేస్తున్నపనిని ఆపి వెళ్ళే వీలులేక''కాస్త ఊరూపేరూ కనుక్కో

ఈ మాసం పెంచాకే స్టూడెంట్సు కు నామీద భయం పుట్టుకొచ్చింది !!!



రు. 15/-లలోనే రేడియో




మా క్రొత్త స్కీము క్రింద మీరు బ్యాటరీ సెల్సుతో పని చేసే మీడియం వేవ్‌పాకెట్ ట్రాన్సిస్టర్ పొందగలరు. పార్టులు జపాన్‌లో తయారుచేయబడినవి. సంగీతం, వార్తలు వగైరా వినండి. ఉత్తమంగా పని చేస్తుంది. పోస్టేజీ రు. 3/-- వి. పి. పార్సెలు కొరకు వ్రాయండి. ఆమోదించబడకపోతే వెం వాపసు చెయ్యబడగలదు.

BUNTY RADIOS (B-19)
Dhigiana, Amritsar.




దేవి పిల్సు
REGD
వాడండి ముఖ్యంగా అలసత్వమైన,
శ్రమముగాకాక పోయిన, బాధతోకూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
ప్రకృతిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు
SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21





ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులలో మహిళలు ఆధారపడునది
లోధ్ర
ఆరోగ్య సౌభాగ్యములకు
70 సంవత్సరముల పైగా
ప్రసిద్ధినొందినది.



కేసరి కుటీరం
ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు. సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ-సికింద్రాబాదు-
బెంగుళూరు


# స్వయంకృతం

కూడదు...పరుగెత్తుకుంటూ రాకపోతే!'' అని విసుక్కుంటున్నాను. ఈ లోగా ''అక్కా... చిల్లర కావాలి'' అంటూ కేకపెట్టాడు వాసు. వాడి పిలుపు విన్పించగానే ఒక్కసారి సుందరిని పరీక్షించాను -- తెల్లముతక చీరలో తెల్లని జాకెట్టుతో బిగించి వేసుకున్న జడ తలమీద జుట్టును ఎవరో వెనక గుంజుతున్నట్లు నొక్కుకుపోగా ఏమిటన్నట్లు ప్రశ్నార్థకంగా నా వైపు చూసింది. వేషం ఎంత వెలవెల బోతోందో...ముఖం అంతకళగాఉంది. పెద్ద పెద్ద కళ్ళూ, వయసులో ఉండి, ఆరోగ్యంగా మెరుస్తున్న చెంపల నిగనిగలూ...ఆ ముఖాన అందమైన ఆ నుదుటిపైన కుంకుమే ఉంటే...

''వదినా...'' లోపలికి వస్తున్నవాసు వంక చూస్తూ అంది సుందరి.

''అక్కా...చేంజ్ కావాలి పదిరూపాయలకు'' పర్సులో వెతుక్కుంటూ గుమ్మంలో నిలబడిఉన్నాడు వాసు. టాక్సీ ఫేర్ చెల్లించి ''ఎక్కడెక్కడ తిరిగారు...? ఏమిటి...'' అని ''ఉండు కాస్త మంచినీళ్లు ముందు తాగు!'' అంటూ వంటింటివైపు నడిచాను.

వంట యింట్లో సుందరిలేదు. బహుశ ఏ పడకగదిలోనో కూర్చొని ఉంటుంది. కాస్త బడలికలేని మనసు కుదుట పడేదాకా సుందరి కన్పించక పోవడమే మంచిదన్పించి ఊరుకున్నాను. నిజానికి వాసు సుందరి ముఖం చూచాడో లేదో తెలియదు.

మూడుగదుల ఆ యింట్లో సుందరిని ఎంతవరకూ దాచగలనో నాకే తెలియలేదు -- అందుకే పడకగదిలో మంచం మీద కూర్చొని అంచుల కొసలు లాగుతూ కిటికీలోంచి శూన్యంగా చూస్తున్న సుందరిని పిలిచి పైకి లేపాను.

''సుందరీ ... నేనంటే నీకు గౌరవం ఉందా'' సూటిగా అడిగాను.

''అదేమిటి వదినా ...?'' ఆశ్చర్యకంగా భయంగా ప్రశ్నించింది.

''ఏమీలేదు ... ఆ జడ వేసుకోడం మార్చుకోమని ఎన్నాళ్లనుంచి చెప్తున్నాను? ఏమిటలా రెండు గుర్రాలని రెండు కొసలకీ కట్టి మరీ బిగించినంతల్లా బిగిస్తావు...కాస్త ఈ రోజయినా విప్పి వదులుగా వేసుకో. రంగు చీర కట్టుకపోతే అదే పోయింది. ఇస్త్రీ చీరయినా కట్టు ... ''

నా ధోరణి అర్థం అయినా అవనట్లు ముఖం పెట్టింది సుందరి. కొనదాకా వచ్చిన ఈ వ్యవహారాన్ని ఇంకా దాచి ప్రయోజనం లేదన్పించిందినాకు -- ''ముఖంలో ఎంత అందముంటే ఏంలాభం ... ముసమ్మలా తయారవుతావు!''

''ముసమ్మలకీ నాకూ తేడా ఏముంది వదినా ?'' నా మాటలు ఆమెను బాధిస్తున్నాయి.

''ఆ తేడా ముందు ముందు మాద్దాం కానీ గబగబా కానిచ్చి నాకు సాయానికి రా... వంట అవలేదు ... వాడు ఆకలి ఆకలి అంటున్నాడు ... '' లేనిపని కల్పించుకుని ఇవతలికి వచ్చేసాను.

అరగంట అయినా ఎక్కడా అలికిడి విన్పించలేదు. బాత్‌రూమ్‌లో వాసు చేస్తున్న నీళ్ల చప్పుడు తప్ప!

''సుందరీ......''

''వస్తున్నా...'' పిల్లిలాగా వచ్చింది. రూపంలో ఇసుమంతయినా మార్పులేదు.

''ఏమీలేదు...'' కోపంగా ముఖం తిప్పేసుకున్నాను.

''అదికాదు వదినా...'' ఏదో చెప్ప బోయింది.

''నాకు పనుంది...'' వెళ్లి పొమ్మన్నట్లు ముఖం మాడ్చుకున్నాను.

ఏం మాట్లాడాలో తన మనసులో భావన నాకు ఎలా చెప్పాలో తెలీక కాబోలు...సన్నగా గొణుక్కుంటూ క్షణం నిలబడి మెల్లిగా లోపలికి వెళ్లిపోయింది.

పిల్లలకు క్యారియర్లు సర్ది ఇచ్చేసి ముగ్గురికీ వడ్డించి, సుందరీ ... వాసూ ... అంటూ పిలిచాను. వాసూ నేను ఏవో కబుర్లు చెప్పుకుంటూ ఎంతసేపు కూర్చున్నా సుందరి రాలేదు. మాట్లాడ్తూనే ఇప్పుడే వస్తానంటూ లోపలికి నడిచాను.

కిటికీ ఊచలు పట్టుకుని వెనక్కి తిరిగి ఉంది సుందరి. సుందరి తప్ప మరెవరూ ఇంట్లోలేరు కాబట్టి...నిలబడి ఉన్న మనిషి సుందరే అని నిర్ణయించుకోవల్సి వచ్చింది. లేకపోతే ఆనవాలు పట్టలేమేమో. వదులుగా జడవేసుకుని కింద ఏమీ పెట్టుకోలేదు. కుచ్చులాగా కొసలు విచ్చుకున్నాయి. పెద్దగా తైల సంస్కారం ఏనాడూ చేసుకోపోడం ఈ నాడు లాభించింది. సన్నంగా తగిన పొడవుతో...శుభ్రమైన చీరలో సుందరి పేరుకు తగినట్లు ఉంది.

"సుందరీ ... " భుజంమీద చేయివేసి పిలిచాను.

"వదినా..." ఉలిక్కిపడింది. కళ్ళల్లో ముత్యాల్లా నీరు.

"ఏడుస్తున్నావా...పనిలో ఏదో విసుక్కున్నాను" సుందరిలో నా మనసులోని భావం చూచాయగా అర్థం అవుతున్న సూచనలు...

"అదికాదు..." ఏదో అనబోయింది.

"ఏదీ చెప్పకు...రా...వాసు పరాయివాడు కాడు..." అంటూ చేయి పట్టుకుని తీసికెళ్ళాను.

గబగబా అన్నం అటూ ఇటూ కెలికేసి అందరికన్నా ముందులేచి వెళ్ళిపోయింది.

"పాపం...ఆవిడను అనవసరంగా ఇబ్బంది పెడ్తున్నావు..." విసుక్కున్నాడు వాసు.

"ఇబ్బందులో...కష్టాలో...మెల్లిగా అలవాటయితే ఏ బాధా అన్పించదు...వాసూ...ఆ అమ్మాయి పుట్టి పెరిగిన వాతావరణం అలాంటిది. మార్చుకోవల్సిన బాధ్యత మనది! "మనం" అన్న పదాన్ని నొక్కిపలికాను.

"అన్నట్టు...సుందరి ముఖం చూసావా?" ఆశగా అడిగాను.

ఆమె ముఖం చూచిన మనిషి ఎవరైనా ఆమెపట్ల ఆసక్తిని పెంచుకుంటారని నా నమ్మకం.

జవాబుగా చూసానన్నట్టు నవ్వాడు వాసు.

నా గుండెల మీద నుంచి బరువు దింపినట్టు తేలయ్యాను. ఆమె ప్రవర్తనలో మార్పువస్తే చాలు ... వాసుకు అన్యాయం జరుగుతోందేమో...నన్నశంక అవసరంలేదు.

రాత్రి భోజనాలనంతరం బావా, మరదు లిద్దరూ కబుర్లలోకి దిగారు ... వాళ్ళిద్దరకూ ముందు గదిలోనే పక్కలేర్పాటుచేసి నేను సుందరితో పడక గదిలో నడుం వాల్చాను.

నాపక్కన పడుకోవడం అలవాటులేక మంచం కొసన ఒత్తిగిల్లి పడుకుంది సుందరి.

"సుందరీ ... " నడుంమీద చేయివేసి లాగాను. ఏమిటన్నట్టు తిరిగింది.

"నిద్రవస్తోందా ?"

"లేదు ... "

"మరలా నిశ్శబ్దంగా ఉండిపోయావేం?"

" ... ... "

"కోపం వచ్చిందా ?"

"మీ తమ్ముడు ఇప్పుడెందు కొచ్చారు?" సూటిగా అడిగింది సుందరి.

"తను వేరే దేశాల్లో ఉంటున్నాడు ... నన్ను చూసిపోదామని ... వచ్చాడు ! "

"అతను వస్తారని తెలిసి ... నన్ను ఎందుకు పిలిపించావు ?"

పిసిపిల్లలాగా ముఖంమీద ఏ భావాన్ని ధ్వనించకుండా మాట్లాడుతోందామె.

"వస్తాడని నాకు ఎలా తెలుస్తుందను కుంటున్నావ్?" అబద్ధం ఆడబోయాను.

"ఇందాకమీరు మాట్లాడుకోలేదూ...?"

మేం ఏదో ధోరణిలో అనుకుని ఉండవచ్చు...దానిని సుందరి ఇంతసులువుగా పట్టేసుకుంటుందని అనుకోలేదు. ఇంక ఏమేంవిందో తెలియదు. ఆమెకు సంబంధించిన

ఒక 'ఎక్స్‌పర్ట్' జాక్‌పాట్ కొడ్తానని పందెం కాసి గెలిచాడు.

"ఏమిటి దీని కిటుకు ?" అని అడిగాడు అతని స్నేహితుడు.

"ఏముందీ ఇవాళ అయిదోతారీకు, నా కిద్దరు పిల్లలు. రెండంకెలనీకూడి ఎనిమిదో నంబరు గుర్రం మీద కట్టాను" అన్నాడు ఎక్స్‌పర్టుజా.

"అయిదూ, రెండూ కూడిక ఏడు కదా వస్తుంది ?" అని తెల్లపోయాడు స్నేహితుడు.

సర్లేహోయ్, నేను లెక్కల్లో ఎప్పుడూ ఫెయిలయ్యేవాడ్నికదా..." అని నసిగాడు జూదగాడు.

విషయాలు ఎన్నో వాసుతో చెప్పాను! ఇంక దాచి ప్రయోజనం తోచక—

"అయితే తప్పేమిటి ?" అన్నాను.

"తప్పేంలేదు—నాకు బావుండదు. పైగా ఆయనొస్తే నేనెందుకూ...చీర మార్చుకోడం ?"

"ఎవరైనా వస్తే కాస్త శుభ్రంగా కన్పిస్తే తప్పా ?"

"అంటే అంతకుముందు శుభ్రంగాలేనా? అయినా... నీ వేదో మారిపోయావు..." దుఃఖాన్ని గుటకలుగా మింగుతోంది.

"నేనేమీ మారలేదు— ఒకవేళ మారినా ప్రమాదకరమైన పని ఏదీ జరగబోవడం లేదు..."

దిండు మీద రాస్తూ వాల్చిన రెప్పలను మూసుకుంది.

నోటితో స్పష్టంగా చెప్పకపోయినా నా భావాలు ఆమెకు అర్థం అవుతున్నాయి...అదే నేను కోరుకునేది. వాసుకు ఇంకో పదిహేను రోజులు గడువుంది. ఈ లోగా ఏదో తేలిపోవాలి—సుందరిలో మార్పు తేవాలి...వాసుతో మాట్లాడేలాగాచేసి, వారిరువురికి మాట్లాడు కునేందుకు అవకాశాలు కల్పించాలి. సుందరికి నలుగురినీ...ముఖ్యంగా చక్రపాణినీ, భార్యనూ చూపాలి.

"సుందరీ..."

కళ్ళు తెరచి చూచింది.

'ఈ మధ్యేం...ఒక తమాషా జరిగింది...'

"........."

"మీ అన్నయ్య ఫ్రెండ్ ఒకాయన తన పెళ్ళి అని పిలిచాడు..."

ఏమీ మాట్లాడకుండా నా వైపే చూస్తోంది సుందరి.

"నేనూ మీ అన్నయ్య వెళ్ళాం...ఆ పెళ్లి కూతుర్ని చూస్తే నువ్వే గుర్తొచ్చావు—అచ్చం నీలాగే ఉంది..." ఏ విషయంలో తనలాగో... విడమర్చలేదు—"ఇంతకీ విషయం ఏమిటంటే ఆవిడ మొదటి భర్త పాపం సడన్‌గా పోయారుట. మహాఅయితే ఆరు నెలలైనా కాపరం చేయలేదేమో...విజయవాడలో టీచర్‌గా ఉంటూండగా ఆయనకు పరిచయం అయిందిట. ఇష్టపడి...పెళ్లి చేసుకున్నారు..."

సుందరి నా వైపు నిశితంగా చూసి, "చదువుకున్నది కదూ...ఏదైనా చేస్తుంది" అంటూ ముఖంమీద మోచేయి కప్పేసుకుంది.

అంతటి ఉత్సాహం నీళ్ళు కారిపోయినా 'ఏం అందులో తప్పేమిటి...ఏదో కొద్ది నెలలు కాపరం చేసినంత మాత్రాన్న వాళ్ల మూలంగా వీళ్ల జీవితాన్ని నాశనం చేసేసుకోవడమేనా ? మొగవాడికి లేని తప్పు...ఆడదాని కెందుకు ?" అన్నాను.

"ఇది తప్పు...ఇది ఒప్పు...అని మన పెద్దలు నిర్ణయం చేసాక...దాని బాగోగులు ఆలోచించడం నాకు చేతకాదు వదినా... మంచో చెడో...నలుగురూ నడచిన దారినే పోవడమే ఉత్తమం !"

స్థిరంగా పలుకుతున్న ఆమె స్వరాన్ని ఎలా మార్చగలనో తెలియడంలేదు. ఎప్పుడూ చకచకా మాట్లాడే నాకే మాటలు తడబడుతున్నాయి. ఆమె కంఠాన్ని మెచ్చుకోగలనేమో కానీ... ఆమె భావాల్ని ఆమోదించలేను—

ఆమెతో ఇంకా వాదించాలంటే...ఆమె బాగా మారాలి... అప్పటిదాకా... నామాట వినదు.

'నాయనమ్మలో తిరుగుతున్నందుకు ఆ వాసనలు బాగానే వొంట పట్టించుకున్నావ్!' అని ఊరుకున్నాను.

నా మాట విన్పించిందో లేదో తెలియదు. మౌనంగా ఉండిపోయింది సుందరి.

మర్నాడు మధ్యాహ్నం... వాసు నిద్ర పోతున్న సమయంలో... సుందరిని పిలిచి... మధ్యాహ్నానికి టిఫెన్ చేయమనిచెప్పి ఆమెకు లేతరంగుల్లో నాలుగు చీరలు కొనాలనే ఉద్దేశ్యంతో బయలుదేరాను. అందరి ఆడ వాళ్ళలాగే చీరల కొట్లోకెడ్తే ఒకపట్టాన రాలేను నేను. ఎలాగో తెముల్చుకుని బయట పడేసర్కి నాలుగున్నర అయిపోయింది. పిల్లలు

# స్వయంకృతం

వచ్చేవేళయింది. "సుందరేంచేస్తోందో...వాసు ఏమనుకుంటాడో..." అనుకుంటూ చకచకా నడుస్తున్న నేను—ఏదో గుర్తొచ్చినట్లు ఆగి పోయాను. వంటరిగా ఉన్న అతనికి ఇష్టం ఉన్నా లేకపోయినా టిఫిన్ ఇస్తుంది సుందరి— ప్లేటు అందుకుంటున్న అతని చేతులవంక చూచాకయినా తప్పనిసరిగా అతని ముఖం పరిశీలిస్తుంది. అప్పుడైనా ... వయసులో ఉండే సహజ లక్షణాలవల్ల ఆమెలో మార్పురాదా?'

ఆలోచించిన కొద్దీ ఇంకో గంట ఆలస్యం చేస్తేనే నయమన్పించింది. పర్సులోని డబ్బు లెక్కచూసుకుని మళ్లీ బట్టలకొట్లోకెళ్లాను.

అవసరంలేనప్పుడు పరిగెత్తే గడియారం — అవసరమైనప్పుడు ఆగిపోతుంది. ఎంతో బలవంతంమీద అరగంట గడిచింది — చీర లన్నీ కెలికేసి, ఒక్కచీరా తీసుకోలేదని కొట్టువాడు గొణుక్కుంటుండగా బయటకు వచ్చేసాను.

ఇల్లు చేరేసరికి ఐదున్నర అయింది. ఇంట్లో పిల్లలు చేస్తున్నగోల వీధిమొదట్లోకి విన్పిస్తోంది. అడవిలో జంతువుల్లాగా అదుపూ ఆజ్ఞా లేకుండా కొట్టుకుంటూ, అరచు కుంటున్నారు వాళ్లు. సుందరి ఉండీ ... ఎలాఊరుకుందో ననుకుంటూ పాకెట్లు బల్లమీదనపెట్టి లోపలికి వెళ్లాను. వంటింట్లో ఏవో గిన్నెలు మూతపెట్టి ఉన్నాయి ఎవరూ లేరు

"వాసు ... " పిలిచాను.

"మామయ్య మేం వచ్చాక బయటికి వెళ్లాడమ్మా" పెద్దాడు చెప్పాడు.

"మరి ... అత్త ... ?"

"తెలీదు"

అన్ని గదుల్లోను వెతికాను...ఇరుగు పొరుగిళ్లకు వెళ్లదామె. ఏదో అనుమానం వచ్చి పడకగదిలోకి వెళ్లి చూసాను.

ఆమె బట్టలు పెట్టుకునే పెట్టె ఖాళీగా వెక్కిరించింది. ఏదో చెప్పలేని భయం... వెన్నులోంచి! ఉత్తరం వంటిదేదైనా దొరుకు తుందేమోనని గదంతా వెతికాను ఎక్కడా ఏమీ లేదు.

పిల్లలకు టిఫిన్ పెట్టడానికి గిన్నెమూత తీయబోతే దానిమధ్య నలుగుతూ కాగితం.

"ఎవరి రాత లెలా ఉంటాయో...అలాగే మనం నడుస్తాం...దానిని మార్చుకోవడం మనం చేయలేని పని. ఈ జీవితానికి ఇంతే రాసాడా భగవంతుడు. నిజంగా ఇంతకన్నా అధికం ఏదైనా ఉంటే నా 'రాతే' వేరుగా ఉండేది.

నీ అభిమానానికి కృతజ్ఞతలు-చెప్పకుండా వెళుతున్నందుకు క్షమార్పణలూ చెప్పు కుంటున్నాను."

సుందరి తెలివితక్కువ తనానికి బాధ పడాలో...ఏడ్వాలో తెలియలేదు.

"మనిషిలో సహజంగా మానసికమైన మార్పూ తెగింపూ వచ్చేదాకా సంస్కరణలతో కానీ సంస్కర్తలతో కానీ పనిలేదు" అని శ్రీ వారెప్పుడో సుందరి విషయం ప్రారంభంలో అన్నమాట అక్షరాలా నిజం అ ంచింది. ★

(ఐపోయింది)




అమృతాంజన్ ఇన్‌హేలర్


తక్షణమే బాధను తగ్గించును.

ముక్కు దిబ్బడ ముక్కు కారుట, తుమ్ములు శిరోభారము అన్నింటికి బాగా పని చేస్తుంది.

ఎప్పుడూ మీ వద్ద వుంచుకోండి

BOS/AJ/1924 TE

రు. 12/-లలోనే రేడియో



మా క్రొత్త స్కీము క్రింద మీరు బ్యాటరీ సెల్సుతో పని చేసే మీడియం వేవ్ పాకెట్ ట్రాన్సిస్టర్ పొందగలరు. పార్టులు జపానులో తయారుచేయబడినవి. సంగీతం, వార్తలు వగైరా వినండి. ఉత్తమంగా పనిచేస్తుంది పోస్టేజి రు. 3 లు. వి. పి. పార్సెలు కొరకు వ్రాయండి. ఆమోదించబడకపోతే వెల వాపసు చెయ్యబడగలదు.

TI UMALA TRADERS,
Govt  gn No 4712,
PENUGO DA (W G.)

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

Bensons-2141-TEL